మంగళవారం 01-10-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 472 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com



## ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై సీఎం సమీక్ష

### పేర్లు నమోదు సమయంలో జాగ్రత్త అవసరం

అధికారులకు రేవంత్ రెడ్డి పలు సూచనలు

**ముందడుగు తెలంగాణ:**

తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష చేశారు. 119 నియోజక వర్గాల్లో గ్రామాలు, వార్డులు లేదా డివిజన్లను ఎంపిక చేశామని అధికారులు సీఎంకి తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టును అక్టోబరు 3 నుంచి 7 వరకు 5 రోజులు నిర్వహిస్తామన్నారు. ఐతే.. ఫ్యామిలీ ఫొటో తియ్యాలా వద్దా అనే డౌట్ రాగా.. కుటుంబ సభ్యులు అనుమతిస్తే తియ్యాలనీ, లేదంటే తియ్యవద్దని సీఎం తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులను ఎవరికి ఇవ్వాలి అనే అంశంపై అధికారులు మిగతా 2లో


## ఒక్కరోజులోనే హైదరాబాద్‌ను మార్చుతారా..

### అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముంది?

చనిపోయే వ్యక్తిని కూడా చివరి కోరిక అడుగుతారు

అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా?

హైడ్రా పనితీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం






**ముందడుగు తెలంగాణ:**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో హైడ్రా పనితీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిగింది. విచారణకు హైడ్రా కమిషనర్ రంగానథ్ వర్చువల్‌గా, అమీన్‌పూర్ తహసీల్దార్ మిగతా 2లో




భారతీయులకు అమెరికా గుడ్ న్యూస్

మిగతా 3లో




ఇకపై లింగమార్పిడి ఇష్టారీతి కుదరదు

మిగతా 3లో



దేవుడినైనా రాజకీయాల నుంచి దూరంగా పెట్టండి

మిగతా 4లో



అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులెవరు

మిగతా 5లో

## ఖర్గే ఆరోగ్యంపై మోడీ జీ, నేను ప్రార్థిస్తున్నాం

- ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలి
- 2047 నాటి వికసిత్ భారత్‌ను చూడాలి
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

**ముందడుగు జాతీయం:**



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించేవరకూ తాను చనిపోనని చేసిన వ్యాఖ్యలపై మిగతా 2లో

## రెజ్లర్లను రోడ్డున పడేసిన బిజెపి

- వారిని కలవడానికి ప్రధానికి సమయం దొరకలే
- బిజెపిని సాగనంపాల్సిన అవసరం ఉంది
- హరియాణా ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ

**ముందడుగు హరియాణా:**

'మన దేశ స్టార్ రెజర్లు అసలు ఏం చేశారు..? న్యాయం కోసం రోడ్డుపై నిరసనలు తెలిపారు. అయినా, రెజ్లర్లను కలవడానికి ప్రధాని నరేంద్ర మోదీకి 5 నిమిషాల సమయం కూడా దొరకలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రా అన్నారు. ఇంతవరకు ఆయన ఒక్కసారి మిగతా 2లో



ముందడుగు
మంగళవారం, 01-10-2024, హైదరాబాద్

# ఒక్కరోజులోనే హైదరాబాద్‌ను మార్చుతారా..

(మొదటిపేజీ తరువాయి)
కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం మీరు ఎందుకు పని చేయాలని ప్రశ్నించింది. సెలవుల్లో ఎందుకు నోటీసులు ఇచ్చి, అత్యవసరంగా కూల్చివేస్తున్నారని అడిగింది. శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని గుర్తు చేసింది. కోర్టు తీర్పుల విషయం కూడా తెలియదా అని తహసీల్దార్‌ను ప్రశ్నించింది. గతంలో మీరు కూల్చివేసిన కేసుపై స్టే విధించిన విషయం తెలియదా? అని అడిగింది. చట్టప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తహసీల్దార్‌ను హెచ్చరించింది.

### హైడ్రా కమిషనర్ తీరుపై అసంతృప్తికరం

మూసీపై కూడా 20 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచాం. జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయి. మిగతావి పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టి పెట్టారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది. కానీ దాని గురించి ఏమాత్రం పట్టించుకోవట్లేదు. మాదాపూర్‌లో ప్రయాణం ఎంత సమయం పడుతుందో తెలుసు కదా? నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుంది. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇళ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థ అనుమతి ఇస్తేనే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తోంది. ఆదివారం కూల్చివేతలు వద్దని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఉంది. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా? హైడ్రా ఏర్పాటు అభినందనీయం.. పనితీరే అభ్యంతరకరం. అమీన్‌పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికరం. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదు. ఎఫ్టీఎల్ నిర్ధరించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారు?" అని




హైకోర్టు ప్రశ్నించింది. విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేసింది. అప్పటివరకు యథాతథ స్థితి కొనసాగించాలని హైడ్రా, అమీన్‌పూర్ తహసీల్దార్‌ను ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పింది.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై సీఎం సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)
లోతైన దర్యాప్తు చేశారు. ప్రభుత్వం దగ్గర ఉన్న రేషన్ కార్డులు, పెన్షన్, రైతు భరోసా, రుణమాఫీ, పంట మీహా, ఆరోగ్యశ్రీ, కంటి వెలుగు వంటి పథకాల డేటాను లెక్కలోకి తీసుకున్నారు. తద్వారా ఓ జాబితా రెడీ చేసుకున్నారు. ఐతే.. అదే ఫైనల్ లిస్ట్ కాదు. పరిస్థితులను బట్టీ అందులో పేర్లు చేర్చడాలు, తొలగించడాలూ ఉంటాయి.

ఓ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు మరీ మరీ చెప్పారు. కుటుంబ సభ్యుల పేర్లు, వివరాలు నమోదు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలూ రాకూడదని స్పష్టం చేశారు. 5 రోజుల పైలట్ ప్రాజెక్టు పూర్తయ్యాక.. పూర్తి రిపోర్ట్ రెడీ చేసి తనకు ఇవ్వాలన్నారు. అధికారులు ఇచ్చే రిపోర్టును పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులతో పోల్చి చూసి, తదనుగుణంగా ప్లాన్ అమలుచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అప్పుడే ఇవ్వరని అనుకోవచ్చు. అధికారులు రిపోర్ట్ ఇవ్వడానికి కొన్ని రోజులు పడుతుంది. తర్వాత సీఎం పరిశీలన, ప్రభుత్వ పరిశీలనకి మరికొంత టైమ్ పడుతుంది. అక్టోబర్‌లో కాకుండా, నవంబర్‌లో ఇచ్చే అవకాశం ఉంది.

# క్షమాపణ చెప్పకుంటే పరువునష్టం దావా వేస్తా

## మాజీ మంత్రి హరీశ్ రావు

**ముందడుగు తెలంగాణ:**

నిత్యం తెలంగాణ ప్రజల సమస్యలపై పోరాడుతున్న తనపై కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే వికృత రాజకీయాలకు తెరలేపుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను పక్కకు మళ్లించటానికి గోబెల్స్ ప్రచారాలను ఆశ్రయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఎలా ఉందంటే.. 'గోల్కొండ కోట, చార్మినార్‌లలో కూడా హరీశ్‌రావుకు వాటాలు ఉన్నాయి' అనేటట్లుగా




ఉందని ఎద్దేవా చేశారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్నందుకుగాను లీగల్ నోటీస్ పంపుతున్నాను. బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌ను ట్విట్టర్ వేదికగా హెచ్చరించారు.

# రెజ్లర్లను రోడ్డున పడేసిన బిజెపి

(మొదటిపేజీ తరువాయి)
కూడా వారితో సమావేశం కాలేదు. రెజ్లర్లను భాజపా ప్రభుత్వం రోడ్డున పడేసింది. ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. ఆత్మగౌరవం కోసం మీరంతా పోరాడుతున్నారు. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఇంతవరకు మీకోసం మోదీ సర్కార్ ఏమీ చేయలేదు. హరియాణా ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలంటే భాజపా ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉంది" అంటూ ప్రియాంక గాంధీ విరుచుకుపడ్డారు.

భారత రాజ్యాంగ మార్పు గురించి కొందరు నాయకులు మాట్లాడుతున్నారని.. అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని హరియాణా ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, భాజపాతో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే రెజ్లర్ల సమస్యను ప్రియాంక ప్రస్తావిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు కురిపించారు.

# ఖర్గే ఆరోగ్యంపై మోడీ జీ, నేను ప్రార్థిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. అవి పూర్తిగా విద్వేషపూరిత వ్యాఖ్యలని పేర్కొన్నారు. ఖర్గే తన వ్యక్తిగత ఆరోగ్య విషయాల్లోకి అనవసరంగా ప్రధాని నరేంద్రమోడీని లాగారని అమిత్ షా అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈమేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు. "నిన్న జమ్మూకశ్మీర్‌లో మల్లికార్జున ఖర్గే చేసిన ప్రసంగంలో అసహ్యకరమైన వ్యాఖ్యలు చేసి తన పార్టీ నేతలను మించిపోయారు. ప్రధాని మోదీపై కాంగ్రెస్ నాయకులకు ఎంతో ద్వేషం, భయం ఉందో ఈ వ్యాఖ్యలు తెలియజేస్తున్నాయి. వారు నిరంతరం మోడీ గురించే ఆలోచిస్తున్నారని ఇవి చెబుతున్నాయి" అని షా విమర్శించారు. ఇక ఖర్గే ఆరోగ్యంపై అమిత్ షా స్పందించారు. "ఖర్గే ఆరోగ్యం విషయంలో మోడీ జీ, నేను ప్రార్థిస్తున్నాం. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని మనమందరం ప్రార్థించాలి. ఆయన ఇంకా చాలా సంవత్సరాలు జీవించాలి. 2047 నాటి వికసిత్ భారత్‌ను చూడాలి" అని షా ఆకాంక్షించారు.



ముందడుగు
మంగళవారం, 01-10-2024, హైదరాబాద్

# భారతీయులకు అమెరికా గుడ్ న్యూస్

## అదనంగా 2.5 లక్షల వీసా అపాయింట్మెంట్లు




**ముందడుగు జాతీయం:**

అగ్రరాజ్యం అమెరికా భారతీయులకు గుడ్ న్యూస్ చెప్పింది. అదనంగా 2.5 లక్షల వీసా అపాయింట్‌మెంట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. పర్యటకులు, నైపుణ్యం కలిగిన కార్మికులతో పాటు స్టూడెంట్స్ కు ఇవి దోహదం చేస్తాయని చెప్పుకొచ్చింది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటనను రిలీజ్ చేసింది.

తాజాగా రిలీజ్ చేసిన స్లాట్‌ల వల్ల వేలాది మంది భారతీయులు సకాలంలో ఇంటర్వ్యూలు పొందడానికి హెల్ప్ చేస్తుందని అమెరికా రాయబార కార్యాలయం చెప్పుకొచ్చింది. అంతేకాకుండా అమెరికా భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని తెలిపింది. వరుసగా రెండో ఏడాది కూడా పది లక్షలకు పైగా నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అపాయింట్‌మెంట్లను యూఎస్ ఎంబసీ చేపట్టింది. ప్రస్తుతం కుటుంబీకులు, బిజినెస్, పర్యటకులపై అమెరికా దృష్టి సారించింది. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో విద్యార్థి వీసాలు జారీ చేయబోతున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం చెప్పుకొచ్చింది. అయితే, ఇప్పటి వరకు ఎన్ని జారీ చేసిందనే విషయంపై యూఎస్ ఎంబసీ క్లారిటీ ఇవ్వలేదు. 2023లో మాత్రం 1.4 లక్షల మంది ఇండియన్ స్టూడెంట్స్ కు వీసాలు ఇచ్చింది అమెరికా.



# ఇది కోర్టు.. కాఫీ షాపు కాదు

## లాయర్‌పై సుప్రీంకోర్టు సీజేఐ ఆగ్రహం

**ముందడుగు జాతీయం:**

సుప్రీంకోర్టులో లాయర్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన పదే పదే 'యా' అని అనడంపై సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇది కోర్టు.. కాఫీ షాపు కాదు' అని అన్నారు. 'యా, యా' అనడం తనకు 'అలెర్జీ'గా ఉందన్నారు. ఈ భాషను కోర్టులో అనుమతించబోనని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్‌ను ప్రతివాదిగా 2018 నాటి పిటిషన్‌లో ఒక న్యాయవాది పేర్కొన్నారు. అయితే ఆర్టికల్ 32 అభ్యర్థన కిందకు ఇది వస్తుందా? మాజీ న్యాయమూర్తిని ప్రతివాదిగా పేర్కొంటూ ఎలా పిల్ దాఖలు చేస్తారు? అని సీజేఐ డీవై చంద్రచూడ్ ప్రశ్నించారు.

కాగా, ఆ న్యాయవాది స్పందిస్తూ, "యా, యా' అప్పటి సీజేఐ రంజన్ గొగోయ్ క్యురేటివ్ ఫైల్ చేయమని నన్ను అడిగారు' అని తెలిపారు. ఇంతలో సీజేఐ చంద్రచూడ్ కల్పించుకున్నారు. 'ఇది కాఫీ షాప్ కాదు. యా, యా ఏమిటి. ఇది నాకు చాలా అలెర్జీగా ఉంది. ఈ వ్యక్తీకరణను కోర్టులో అనుమతించలేం' అని అన్నారు. మరోవైపు జస్టిస్ గొగోయ్ ఈ కోర్టు మాజీ న్యాయమూర్తి అని సీజేఐ డీవై చంద్రచూడ్ గుర్తు చేశారు. ఆయనకు వ్యతిరేకంగా ఇలాంటి పిటిషన్ దాఖలు చేయలేరని, అంతర్గత విచారణ కోరడం కుదరదని స్పష్టం చేశారు. ఈ పిటిషన్‌ను రిజిస్ట్రీ పరిశీలిస్తుందని తెలిపారు. ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న జస్టిస్ గొగోయ్ పేరును పిటిషన్ నుంచి తొలగించాలని ఆ న్యాయవాదికి సూచించారు.


# ఇకపై లింగమార్పిడి ఇష్టారీతి కుదరదు

## మానసిక వైద్యుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి

**ముందడుగు జాతీయం:**

లింగమార్పిడి ఇకపై ఇష్టారీతిన చేయించుకోవడం కుదరదు. లింగమార్పిడి, ప్రీహార్మోనల్ థెరపీకి ముందు మానసిక ఆరోగ్య నిపుణుల నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను పొందాల్సి ఉంటుంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌వోపీ) విడుదల చేసింది. ఎవరైనా ట్రాన్స్‌జెండర్ 18 ఏండ్ల లోపు లింగ నిర్ధారిత సర్జరీ చేయించుకోవాల్సి ఉంటుంది. అంతకుముందు ఏడాదిపాటు ఎండ్రోక్రైన్ చికిత్సపై స్థిరంగా ఉన్నట్టు సర్టిఫికెట్ తీసుకోవాలి.

ఈ మేరకు గైనకాలజిస్టులు, సైకాలజీ/సైకియాట్రిస్టులకు కూడా కొన్ని సూచలను చేసింది. సర్జరీ తర్వాత ఆ వ్యక్తి ఎలా ఉండాలని కోరుకుంటున్నాడు, పేషెంట్ పేరు, సర్వనామం పరంగా ఎలా సంబోధించాలనుకుంటున్నాడు వంటివి అర్థం చేసుకోవాల్సి ఉంటుందని గైనకాలజిస్టులకు సూచించింది. అలాగే, ఎండోక్రినాలజీ పరీక్షకు ముందు సైకియాట్రిస్ట్ నుంచి



ఒక సర్టిఫికెట్, లింగ నిర్ధారణ సర్జరీకి ముందు క్లినికల్ సైకాలజిస్ట్/సైకియాట్రిస్ట్ నుంచి మరో సర్టిఫికెట్‌ను ట్రాన్స్‌జెండర్లు సమర్పించాల్సి ఉంటుంది. వీరు పేషెంట్ మానసిక ఆరోగ్యాన్ని పరీక్షించి సర్టిఫికెట్ అందజేస్తారు.

# 2.17కోట్ల సిమ్ కార్డులు రద్దు చేసే యోచనలో కేంద్రం

## సైబర్ నేరాలను అరికట్టే దిశగా అడుగులు

**ముందడుగు జాతీయం:**

సైబర్ నేరాల సంఖ్య భారత్‌లో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సైబర్ నేరాలను అరికట్టాలనే ఆలోచనతో నకిలీ పత్రాలు సమర్పించి సిమ్ తీసుకుని సైబర్ క్రైమ్‌లలో ప్రమేయం ఉన్న సిమ్ కార్డుల రద్దు దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ చర్యలు అమల్లోకి వస్తే దాదాపు 2.17 కోట్ల సిమ్‌కార్డులు రద్దు అయ్యే అవకాశం ఉంది. అలాగే, 2.26 లక్షల మొబైల్ ఫోన్లను కూడా బ్లాక్ చేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు ప్రసారం అవుతుంది. ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్వహించిన భేటీలో ఈ కనెక్షన్ల రద్దుకు సంబంధించిన సమాచారాన్ని టెలికాం శాఖ సమర్పించింది. ఆ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్, ఆర్‌బీఐ, జాతీయ దర్యాప్తు సంస్థ, ఐటీ శాఖ, సీబీఐకు చెందిన అధికారులు, ఇతర భద్రతా ఏజెన్సీలకు చెందిన నిపుణులు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులు సైతం పాల్గొన్నారు. సిమ్ కార్డులు జారీ చేసేప్పుడు కేవైసీని సమర్థవంతంగా అమలుచేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రిత్వా శాఖ తెలిపింది.

ముందడుగు
మంగళవారం, 01-10-2024, హైదరాబాద్

## దేవుడినైనా రాజకీయాల నుంచి దూరంగా పెట్టండి

### నెయ్యి కల్తీ జరిగినట్లు ఆధారాలు లేవు

### అక్టోబర్ 3కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు





ముందడుగు జాతీయం:

తిరుమల లడ్డు నెయ్యిలో కల్తీ జరిగినట్లు వచ్చిన ఆరోపణల పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కల్తీ నెయ్యిని తిరుమల లడ్డూ తయారీలో వాడినట్లు ఆధారాలు లేవు అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నెయ్యి కల్తీ జరిగినట్లు సాక్ష్యం చూపించండి అని సుప్రీంకోర్టు కోరింది. లడ్డూ కల్తీ జరిగిందని తేల్చేందుకు శాంపిల్‌ని ల్యాబ్‌కి పంపించారా? అని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. అలాగే.. లడ్డూలను ముందుగానే పరీక్షకు ఎందుకు పంపలేదు? అని సుప్రీంకోర్టు నిలదీసింది. నెయ్యి కల్తీ అయ్యింది అని వచ్చిన రిపోర్టుపై సెకండ్ ఒపీనియన్ తీసుకున్నారా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అంతేకాదు.. మైసూర్, గజియాబాద్ ల్యాబ్‌ల నుంచి సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదు అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇతర సప్లయర్ల నుంచి శాంపిల్ తీసుకోవాలి అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చివరకు సుప్రీంకోర్టు ఓ సంచలన వ్యాఖ్య కూడా చేసింది. కనీసం దేవుడినైనా రాజకీయాల నుంచి దూరంగా పెట్టండి అని అత్యున్నత న్యాయస్థానం అందంటే.. పరిస్థితి ఎలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు.

లడ్డూ తయారీలో నాణ్యత లేదు అని భక్తులు కంప్లైంట్ ఇచ్చినట్లు టీటీడీ తరపు లాయర్ లూథ్రా తెలపగా.. మొత్తంగా ల్యాబ్ రిపోర్టులో ఉన్న నెయ్యితో.. లడ్డూ తయారుచేసినట్లు ఆధారాలు లేవు అని సుప్రీంకోర్టు తెలిపింది. రెండువైపులా వాదనలను రికార్డ్ చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. విచారణను గురువారం (అక్టోబర్ 3)కి వాయిదా వేసింది.





### కోహ్లర్ భారతదేశంలో

## మొట్టమొదటి స్టూడియో కొహ్లర్‌ను ప్రారంభం

ముందడుగు హైదరాబాద్:

బాత్ మరియు కిచెన్ సొల్యూషన్స్‌లో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కోహ్లర్ భారతదేశంలో తన మొట్టమొదటి స్టూడియో కోహ్లర్‌ను ప్రారంభించడంతో హైదరాబాద్ విలాసవంతమైన, ఆవిష్కరణలలో కొత్త మైలురాయిని నెలకొల్పింది. భారతదేశంలో బాత్రూమ్ డిజైన్ మరియు ఫిట్టింగ్‌లను పునర్నిర్వచించేందుకు నగరం నడిబొడ్డున బంజారాహిల్స్, రోడ్ నెం.2, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న దీన్ని ఏర్పాటు చేయగా, ఈ స్థలం ప్రేరణ, కళను మిళితం చేసే, మరియు ఆవిష్కరణల కేంద్రంగా మారింది. స్టూడియో కోహ్లర్ ఒక లీనమయ్యే ఉత్పత్తుల సమాహారాన్ని అందిస్తుంది. ఇక్కడ ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు మరియు వివేకవంతులైన వినియోగదారులు అసాధారణమైన ఉత్పత్తులను ఎంపిక చేసుకునేందుకు, సృజనాత్మక సంభాషణలో పాల్గొనడం, డిజైన్ విజన్‌లకు జీవం పోసేందుకు అవకాశం ఉంటుంది.

ఈ సందర్భంలో కోహ్లర్ కో చైర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డేవిడ్ కోహ్లర్ మాట్లాడుతూ, "మా డిజైన్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తూ, భారతదేశంలో మా మొట్టమొదటి స్టూడియో కొహ్లర్‌ను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాం అన్నారు.

### గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రారంభించిన వ్యవసాయ సలహా హెల్ప్‌లైన్

## హలో గోద్రెజ్





ముందడుగు హైదరాబాద్:

భారతదేశంలోని అతిపెద్ద, వైవిధ్యభరితమైన ఆహార మరియు వ్యవసాయవ్యాపార సంస్థలలో ఒకటైన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (జిఏవిఎల్), పంట రక్షణకు వాస్తవ సమయం లో ఫోన్ కాల్ ద్వారా నిపుణుల సలహాలను అందించడానికి బహుభాషా వ్యవసాయ సలహా హెల్ప్‌లైన్ 'హలో గోద్రెజ్'ను ఇటీవల ప్రారంభించినట్లు ప్రకటించింది.

ఈ కార్యక్రమం గురించి గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ, "గోద్రెజ్ ఆగ్రోవెట్ వద్ద మేము చేసే ప్రతి పనిలో రైతు కుటుంబాల అభ్యున్నతి ప్రధానమైనది. మంచి దిగుబడి కోసం సరైన సమయంలో సరైన పరిష్కారాల లభ్యత మరియు వినియోగం తప్పనిసరి అయినందున, వాస్తవ సమయంలో వ్యక్తిగతీకరించిన పరిష్కారాలను అందించడం ద్వారా రైతులు మరియు వ్యవసాయ నిపుణుల మధ్య అంతరాన్ని తగ్గించడంలో "హలో గోద్రెజ్" మాకు సహాయం చేస్తుంది." అని అన్నారు.

## కాంకర్ ఒకేషనల్ కాలేజీలో మెడికల్ ఎక్స్ పో

### పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన



ముందడుగు కర్నూల్:


కర్నూల్ జిల్లా కేంద్రంలోని కాంకర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో మెడికల్ ఎక్స్ పో కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఒకేషనల్ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కాలేజీ లెక్చరర్స్ తో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పేషెంట్ నమోదు పట్టిక, రక్త మోతాదు, బ్లడ్ గ్రూపింగ్, బిపి ,హాస్పిటల్ జీవా వ్యక్తపదార్థాలు గురించి ప్రాక్టికల్ గా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూల్ రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఎస్. వి.ఎస్ గురవయ్య శెట్టి హాజరై విద్యార్థులకు ఒకేషనల్ గ్రూపులకు సంబంధించిన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంకర్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ కొంకతి వేణుగోపాల్ మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లెక్చరర్స్ గౌతమి, నాగేంద్ర, మధు, సుస్మిత, కళ్యాణి, మాధవి లత, ద్రాక్షాయిని, అరుణ, గీత, రాజశేఖర్ స్వాములు సురేష్ తదితరులు పాల్గొన్నారు...

ముందడుగు
మంగళవారం, 01-10-2024, హైదరాబాద్

# సేల్స్ సర్వీస్‌లో ఒప్పో ఇండియా నంబర్ వన్ స్థానం కైవసం

ముందడుగు హైదరాబాద్:

అసమానమైన సేవా అనుభవాన్ని అందించాలనే తన నిబద్ధతకు అనుగుణంగా ఒప్పో ఇండియా విక్రయాల అనంతరం సేవలు అందిస్తూ వినియోగదారుల సంతృప్తిలో నంబర్ వన్ స్థానాన్ని సంపాదించింది. తన వినియోగదారులలో 62% మంది తమ స్టోర్‌లో అమ్మకాల అనంతరం సేవ విషయంలో 'చాలా సంతృప్తికరంగా ఉన్నాము' అని రేటింగ్ ఇచ్చారు. ఆగస్టు 2024లో, కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ భారతదేశంలోని మొదటి ఐదు స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌లకు సంబంధించి 2,000+ మంది వినియోగదారులతో వారి విక్రయానంతర సేవా అనుభవాలను కొలిచేందుకు ఒక సమీక్షను నిర్వహించింది. ఈ గుర్తింపు ఒప్పో ఇండియా నూతన తరం కేంద్రాల ద్వారా సేవా అనుభవాన్ని పెంపొందించేందుకు వినియోగదారుడే మొదట అనే విధానాన్ని ప్రతిబింబిస్తుంది.




# హైడ్రా.. వరమా? శాపమా?

ముందడుగు:

హైడ్రా విషయానికి వస్తే ఈ కూల్చివేతలు ఇప్పట్లో ఆగేలా లేవు. వీటివల్ల చెరువుల పరిధిలోని అక్రమ నిర్మాణాలు తొలగిపోయి, వరద ప్రభావానికి గురవుతున్న ప్రజల కష్టాలు గట్టెక్కుతాయి. చెరువులు బాగుపడి, నిల్వ సామర్థ్యం పెరిగి, నీటి సమస్య తీరవచ్చు. హైదరాబాద్ వీధులు చెరువులను తలపించే రోజులు పోతాయి. వర్షాకాలం ట్రాఫిక్‌జామ్ పీడ వదులుతుంది. నగరం పూర్వకళను సంతరించుకోవచ్చని నగరవాసుల ఆశ. అయితే ప్రస్తుతం కూలుస్తున్న కట్టడాల్లో ఎక్కువగా ఫంక్షన్ హాళ్లు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయి. అవన్నీ ధనవంతులవే. వారికి ఈ నిర్మాణాలు కూలిపోవడం వల్ల పెద్దగా నష్టమేమీ ఉండదు. పైగా కన్వెన్షన్ల అద్దెల రూపంలో పెట్టుబడికి మించి రాబడి వచ్చి ఉండవచ్చు. వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు తమ కబ్జాల గురించి నోరు మెదపడం లేదు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తుండటంతో అక్రమ నిర్మాణాలు కొన్ని బయటపడుతున్నాయి. సామాన్యుల పరిస్థితి ఏమిటి? అధికారికంగా అన్ని రకాల అనుమతులు ఉన్నాయనే కారణంగా ప్లాట్లు కొన్నవారి గతేమిటి? గూడు కండ్లముందే కూలుతుంటే వారి గుండెలు ఆగిపోవా? నగరంలో చెరువులను ఆనుకొని వందల వెంచర్లున్నాయి. లక్షల జనాభా వాటిలో నివసిస్తున్నారు. చాలామంది 1020 ఏండ్ల కిందటే వాటిని కొనుగోలు చేశారు. ప్రశాంతంగా ఉన్నవారి జీవితాల్లోకి ఇలా చొరబడితే వారిని కాపాడేదెవరు? ఇప్పటికే ఏ అర్ధరాత్రి, ఏ ముప్పు ముంచుకొస్తుందోనని వారు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. అదీకాకుండా చాలామంది ఇలాంటి ఇండ్లను బ్యాంకు లోన్ల ద్వారా కొనుక్కున్నారు. కూల్చివేతతో బ్యాంకు రుణం తీరిపోదు. అప్పుదారులు, హామీదారుల్లో చాలామంది ఉద్యోగులే అయి ఉంటారు. వారి శాలరీల్లో కోతలు ఆగవు. మరో ఇంటి కిరాయి తప్పదు. ఈ కబ్జా సామ్రాజ్యంలో వారి పాత్ర లేకున్నా శిక్షను భరించాల్సి వస్తుంది. దీనిపై ప్రభుత్వం సమాధానమేమిటి?

అక్రమ కట్టడాల్లో స్కూళ్లు, కాలేజీలు, హాస్పిటళ్లు కూడా ఉంటాయి. వాటిలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి ఏమిటి? కట్టిన ఫీజులు ఎవరు వెనక్కి ఇస్తారు? హాస్పిటళ్లలోని రోగులు ఎటు వెళ్తారు? ఇలా ఎన్నో సమస్యలకు తక్షణ పరిష్కారం కావాలి. కూల్చేశాక ఎంత మాట్లాడినా ప్రయోజనం శూన్యం. ముందు వెనుక ఆలోచన లేకుండా ఏదో ఘనకార్యం చేస్తున్నట్టు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వీటికి సమాధానం ముందు ఇవ్వాలి. నివాసాలకు ఎలాంటి నష్టం జరగదని హామీ ఇవ్వాలి. విద్యాలయాలు, దవాఖానలకు సమయమివ్వాలి. హైదరాబాద్ చెరువుల్లో సగానికి పైగా కబ్జాకు గురైనట్టు పలు నివేదికలు చెప్తున్నాయి. రిమోట్ సెన్సింగ్ సమాచారం ప్రకారం.. నగరం చుట్టుపక్కల 56 చెరువుల్లో 10,417 ఎకరాల విస్తీర్ణం 3,974 ఎకరాలకు కుదించుకుపోయింది. అంటే 60 శాతం దురాక్రమణ జరిగిందన్నమాట. మరి వీటన్నిటిని కూల్చుకుంటూపోతే పూర్తయేదెన్నడు? నష్టపోయే అమాయకులకు ప్రత్యామ్నాయమేమిటి? చాలా నిర్ణయాలు హైడ్రా కమిషనర్ వైపు నుంచి ప్రజలకు తెలుస్తున్నాయి. అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలుంటాయని ఆయన ఎప్పుడో అన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, రిజిస్ట్రేషన్ అధికారులపై చర్యలు తీసుకొనే అధికారాలు హైడ్రాకు ఉన్నాయా? చెరువుల పరిధిలో స్థలాలు, ఇల్లు కొన్నవాళ్లు బిల్డర్లపై కేసులు పెట్టాలని కమిషనర్ అంటున్నారు. పెడితే ప్రయోజనమేమిటి? ప్రభుత్వ స్థలాలను పూడ్చేసిన వాహనాలను స్వాధీనం చేసుకుంటామని అంటున్నారు. ఇది అన్యాయం కాదా! ఇలాంటి విషయాలపై ప్రభుత్వమే మాట్లాడాలి. అధికారి శాసనకర్త కాదు. ఒక పెన్ను పోటుతో ఆయన ఉన్నపళంగా కేంద్ర సర్వీసులోకి వెళ్లవచ్చు. మిగిలేది కాంక్రీట్ గుట్టలు, నిర్వాసిత ప్రజలే. సమయానికి స్పందించకపోతే జరిగే లాభం కన్నా నష్టమే ఎక్కువ. ఈ నేపథ్యంలో ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరం ఉన్నది. హైడ్రా చేస్తున్న అక్రమ కూల్చివేతలపై విచారణ సందర్భంగా ఈరోజు తెలంగాణ హైకోర్ట్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలోనైనా, కమిషనర్, రాజ్యాంగ నిబద్ధతను ప్రదర్శించాలి. రాజ్యాంగం సర్వోన్నతమని గుర్తెరిగి, న్యాయం పట్ల కట్టుబడి ఉండాలి. ఇకనైనా అక్రమ కూల్చివేతలు ఆపివేసి, న్యాయబద్ధమైన విధివిధానాలు తయారు చేసి, ప్రజాస్వామ్యబద్దంగా చర్చించి ప్రజల భాగస్వామ్యంతో చెరువులు మరియు పర్యావరణాన్నీ కాపాడాలి. హైడ్రా తాత్కాలికంగా కొందరిని బాధపెట్టినా... దీర్ఘకాలికంగా హైదరాబాద్ దిశ దశను మార్చేస్తది, కాకపోతే దీన్ని చేసే విధానం కరెక్టుగా లేదు, అదే ఈరోజు ధర్మాసనం కూడా చెప్పింది.



కొన్నె దేవేందర్..
రచయిత, రాజకీయ విశ్లేషకులు

# శ్రీశైలం దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం



ముందడుగు శ్రీశైలం:

శ్రీశైల మహాక్షేత్రంలో అక్టోబరు 3 నుండి 12వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఎంతో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆహ్వాన పత్రికను అందజేసి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవదాయ కమీషనర్ ఎస్.సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, అర్చకస్వాములు, వేదపండితులు ముఖ్యమంత్రి కలిసి దసరా మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామి అమ్మవార్ల జ్ఞాపికను చిత్రపటాన్ని అందజేయడం జరిగింది.

# అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులెవరు

## హైడ్రాకు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆర్టీఐ దరఖాస్తు

ముందడుగు హైదరాబాద్:

హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో హైడ్రా పేరుతో ఎక్కడెక్కడ ఎన్ని ఇళ్లు కూల్చివేశారు. ఇప్పటివరకు మొత్తం కూల్చిన ఇళ్ల వివరాలు తెలపండి. ఇళ్ల కూల్చివేతకు ఇప్పటివరకు అయినా ఖర్చు ఎంత.. వాటి వివరాలు తెలపండి. మీరు కూల్చిన ఇళ్లకు అనుమతి ఇచ్చిన వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు ఎంతమంది. వారిపై ఇప్పటివరకు ఎంతమంది అధికారులపై ఏలాంటి చర్యలు తీసుకున్నారు. వీటికి సంబంధించిన సమాచారం స్పష్టంగా తెలుగులో అందించాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ నుంచి హైడ్రా కమిషనర్ కార్యాలయానికి ఆర్టీఐ దరఖాస్తు చేశామని ఫౌండర్ రాజేంద్ర పల్నాటి తెలిపారు.

